వుదయం
ఆదివారం, నవంబర్ 30 , 2025

# ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి...

**– అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత**



జగిత్యాల నవంబర్ 29 (వుదయం ప్రతినిధి) ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలకు రాగానే వేగవంతంగా కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ బిఎస్ లత తెలిపారు శనివారం జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం వెల్గటూర్ మండలంలో శ్రీనిధి కృష్ణ రైస్ మిల్లులను గొల్లపల్లి మండలంలోని సూర్య రైస్ మిల్లును అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి ఎస్ లత ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల దృష్ట్యా నాణ్యత ప్రమాణాల ప్రకారం వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి అదే రోజు రైస్ మిల్లులకు తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ధాన్యం నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేయాలన్నారు కొనుగోలు కేంద్రాల్లో సన్న దొడ్డు రకం ధాన్యం 17 శాతం తేమ ఉన్నా కొనుగోలు ప్రక్రియ కొనసాగించాలని తెలిపారు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని రైతులకు 48 గంటల్లోగా చెల్లింపులు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు కొనుగోలు కేంద్రల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని సూచించారు రైస్ మిల్లుల వద్ద ఎలాంటి జాప్యం లేకుండా దిగుమతి అయ్యేలా చూడాలన్నారు హమాలీల సమస్య లేకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.

రైస్ మిల్లుకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని సెంటర్ నిర్వహకులతో సమన్వయం చేసుకోవాలని రైస్ మిల్లు యజమానులకు సూచించారు రికార్డులు పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పడు అప్ డేట్ చేసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు క్లస్టర్ అధికారులు సివిల్ సప్లై అధికారులు సెంటర్ ఇంచార్జులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో 16వ దీక్షా దివస్ కార్యక్రమం...



జగిత్యాల నవంబర్ 29 (వుదయం ప్రతినిధి) 16వ దీక్షా దివస్ సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు కోరుట్ల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాజీ మంత్రి రాజేశం గౌడ్ మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాబు రెడ్డి జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ 2009 నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ చరిత్రలోనే కాదు భారత రాజకీయాల్లో ఒక మహత్తర మలుపు అని పేర్కొన్నారు ఆ దీక్ష ప్రజల్లో పెరిగిన తెలంగాణ ఆత్మగౌరవ జ్వాలను మరింతగా రగిలించి సమూహ స్ఫూర్తిని పెంచి చివరికి తెలంగాణ రాష్ట్ర సాధనకు బాటలు వేసిందని ఆయన గుర్తు చేశారు తెలంగాణ ఉద్యమం కోసం తన ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరవలేనివని వారి ఆశయాలను నెరవేర్చడం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజలతో పాటే ఉండి పని చేస్తుందన్నారు 16 సంవత్సరాలు గడిచినా తెలంగాణ కోసం చేసిన ఆ దీక్షా స్ఫూర్తి మరింతగా పెరిగిందని అదే భావంతో ప్రజా సేవను కొనసాగించడం తమ బాధ్యత అని తెలిపారు గ్రామాల నుంచి రాష్ట్ర స్థాయి వరకు అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని అమరవీరుల ఆశయాలను నెరవేర్చడానికి కట్టుబడి పని చేస్తామని ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుండి పోరాటం చేస్తుందని తెలిపారు నాయకులు కార్యకర్తలు తమ ఆత్మవిశ్వాసాన్ని పునరుద్ధరించుకొని తెలంగాణ కోసం తీసుకున్న ప్రతిజ్ఞను మళ్లీ మరొక్కసారి గుర్తు చేసుకున్నారు.

# సెన్సిటివ్ క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు...

**- సౌకర్యాలపై సరైన చర్యలు తీసుకోవాలి...**

**- జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**




జగిత్యాల నవంబర్ 29 (వుదయం ప్రతినిధి) గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి సెన్సిటివ్ క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు పోలింగ్ కేంద్రాలలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ తెలిపారు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు సెన్సిటివ్ క్రిటికల్ పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన ఏర్పాట్లపై జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తో కలిసి ఎమ్మార్వో ఎంపిడిఓ లకు ఎస్హెచ్ఓ లకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో గత 2019 గ్రామపంచాయతీ ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సెన్సిటివ్ క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను సంబంధిత మండల ఎమ్మార్వో ఎంపీడీవో ఎస్ హెచ్ వో లు సమన్వయంతో గుర్తించాలని అలాగే ఎన్ని పోలీస్ స్టేషన్లో వెబ్ కాస్టింగ్ అవసరం ఉందో ఎంత మంది మైక్రో అబ్జర్వర్లు అవసరం ఉందో తెలపాలని సూచించారు పోలింగ్ స్టేషన్లలో ఏర్పాట్లు ఓటర్లకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాట్లు చేసుకోవాలని వికలాంగులకు వీల్ చైర్లు అందుబాటులో ఉండే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కాన్ఫరెన్స్ లో లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు జిల్లా ఎన్నికల విభాగం సంబంధిత అధికారులు పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన ఏఆర్ఎస్ఐ రాజేశ్వర్



జగిత్యాల నవంబర్ 29 (వుదయం ప్రతినిధి) పోలీస్ శాఖలో గత 40 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న ఏఆర్ఎస్ఐ రాజేశ్వర్ శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ పూలమాల వేసి శాలువలతో సన్మానించారు సుధీర్ఘ కాలంగా పోలీస్ శాఖ లో విధులు నిర్వహించి సేవలు మరువమన్నారు పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించవచ్చునన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు కిరణ్ కుమార్ వేణు సైదులు సిబ్బంది పాల్గొన్నారు.

## జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్‌ని కలిసిన డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ జైపాల్ రెడ్డి



జగిత్యాల నవంబర్ 29 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ఓ గా పదోన్నతి పొందిన డాక్టర్ జైపాల్ రెడ్డి జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ని కలిసిన డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ జైపాల్ రెడ్డి



కోరుట్ల నవంబర్ 29 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా డిప్యూటీ డీఎంహెచ్ఓ గా పదోన్నతి పొందిన డాక్టర్ జైపాల్ రెడ్డి కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ని కోరుట్ల పట్టణ కల్లూరు రోడ్డులో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# బిఆర్ఎస్ నాయకుడు పేస్ డైరెక్టర్ బీజేపీ లో చేరిక...



కోరుట్ల నవంబర్ 29 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం సిరికొండ గ్రామానికి చెందిన భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు నాంపెల్లి శ్రీధర్ శనివారం రాజన్న సిరిసిల్ల భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి కండువా కప్పి బీజేపి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో కథలాపూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మల్యాల మారుతి భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వర్రావు భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కొడిపెల్లి గోపాల్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు బద్రి సత్యం గాందారి శ్రీనివాస్ పిడుగు ఆనంద్ రెడ్డి కాసోజీ ప్రతాప్ తెడ్డు మహేష్ వొద్దాటి సునీల్ భూమేష్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల టూ శబరిమలకు ప్రత్యేక రైలు సౌకర్యం కల్పించండి...



జగిత్యాల నవంబర్ 29 (వుదయం ప్రతినిధి) ఉత్తర తెలంగాణ నుండి పెద్ద సంఖ్యలో అయ్యప్ప దీక్షపరులు స్వాములు మకర విలక్కు మకర సంక్రాంతి పూజలకు అయ్యప్ప స్వామి దర్శనానికై శబరిమలకు వెళ్తుంటారని జగిత్యాల నుంచి శబరిమలై కి ప్రత్యేక రైలు సౌకర్యం కల్పించాలని పిసిసి సేవాదళ్ కార్యదర్శి బోగోజి ముకేష్ కన్నా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు శనివారం స్థానిక ఓ అయ్యప్ప పూజ కార్యక్రమాని హాజరైన మంత్రి కి ముకేశ్ కన్నా వినతిపత్రం అందజేశారు వరంగల్ సికింద్రాబాద్ రైల్వే ప్రాంతాల నుంచి ప్రైవేట్ వాహనాలలో శబరిమలకు వేలాది మంది భక్తులు పోతారని పేర్కొన్నారు స్వాముల రద్దీ దృష్ట్యా సికింద్రాబాద్ డివిజన్ ప్రాంతాల్లో ప్రత్యేక రైలు సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అదే జగిత్యాల నుండి వయా కరీంనగర్ మీదుగా నాందేడ్ నుండి శబరిమలకు ప్రత్యేక రైలు సౌకర్యం కల్పించినట్లయితే నిజామాబాద్ జగిత్యాల కరీంనగర్ ప్రాంత అయ్యప్ప దీక్షపరులకు ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని రైల్వే అధికారులకు ప్రత్యేక రైలు సౌకర్యం కల్పించే విధంగా చొరవ తీసుకోవాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ముకేశ్ కన్నా విన్నవించారు సమస్యను సావధానంగా విన్న మంత్రి వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి జగిత్యాల నుండి శబరిమలకు అయ్యప్ప దీక్ష స్వాములకు ప్రత్యేక రైలు సౌకర్యం కల్పించే విధంగా కృషి చేస్తానని సికింద్రాబాద్ జిఎం దృష్టికి వెంటనే సమస్యను తీసుకెళ్లి ప్రత్యేక రైలు సౌకర్యం కల్పిస్తానని మంత్రి అన్నారు ఈకార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ డిసిసి జగిత్యాల జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం తోపాటు పెద్ద సంఖ్యలో స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ ...

**- సాధారణ ప్రసవాలకే మొగ్గు చూపాలి...**

**- పలు స్కానింగ్ సెంటర్ల పరిశీలన...**

**- జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి.**



కోరుట్ల నవంబర్ 29 (వుదయం ప్రతినిధి): ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇస్తామని అన్ని రకాల సేవలకు సిబ్బంది సిద్ధంగా ఉన్నారని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి అన్నారు శనివారం కోరుట్ల ప్రభుత్వ ఆస్పత్రికి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు గర్భిణీ మహిళల కు సేవలు ఏవిదంగా అందుతున్నాయని వారికి ఎలాంటి ఇబ్బంది కలిగిన తమను సంప్రదించాలని వారికి సూచించారు గర్భిణీ స్త్రీలను అడిగి వారి సమస్యలపై ఆరా తీశారు తల్లి పిల్లల ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్యుల ఆశా వర్కర్ ఏఎన్ఎం సూపర్ వైజర్ ల పని తీరు గురించి తెలుసుకున్నారు మహిళలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు కుడా నిర్వహిస్తామని తెలిపారు గర్భిణీ స్త్రీలను ప్రసవాలు జరిగిన వారిని కలిసి వసతుల గురించి ఆరా తీశారు సమీక్ష సమావేశం నిర్వహించి అనంతరం అన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం లో ఏరియా ఆసుపత్రి సూపరెండేంట్ సునీత రాణి వైద్యురాలు చైతన్య సుధ విజయలక్ష్మి వైద్యులు వినోద్ రమేష్ హెల్త్ ఎడ్యుకేటర్ భూమేష్ శంకర్ సూపర్వైసర్ ధనుంజయ్ నాగభూషన్ ఫార్మాసిస్ట్ ఉదయ్ ప్రసాద్ రబ్బానీ రియాజ్ సాజిద్ ఏఎన్ఎం లు ఆశా కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు. స్కానింగ్ సెంటర్ల తనిఖీ నిర్వహించి నామ్స్ ప్రకారం అన్ని నిబంధనలు పాటించాలని లింగ నిర్ధారణ పరీక్షల సమయంలో గోప్యత పాటించాలని అలాంటి గోప్యత పాటించకుంటే చట్టరీత్య కేసులు నమోదు చెపిస్తామని వైద్యులు వారు శిక్షార్హులేనని ఉప వైద్యాదికారి జైపాల్ రెడ్డి ఈ సందర్బంగా ఆదేశాలు జారీ చేశారు

# సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో రాజ్యాంగ వారోత్సవాలు...



జగిత్యాల నవంబర్ 29 (వుదయం ప్రతినిధి) తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆమోద వారోత్సవాలు నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నారు శనివారం ఈ వారోత్సవాల్లో భాగంగా వివిధ సంఘాలకు జిల్లా సీనియర్ సిటిజన్స్ కౌన్సిలింగ్ కేంద్రం సమావేశ మందిరంలో జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ వివిధ సంఘాల ప్రతినిధులకు రాజ్యాంగం పుస్తకాలు అందజేశారు అనంతరం అయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి ఇంటి మీద జాతీయ జెండాను ఎగురవేసినట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఇంటికి రాజ్యాంగం పుస్తకాన్ని కానుక గా ఇవ్వాలన్నారు కుటుంబం ను యూనిట్ గా తీసుకొని తల్లిదండ్రులు తమ పిల్లలకు రాజ్యాంగం మీద అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంస్థల్లో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించి విద్యార్థి దశ లోనే ప్రజాస్వామ్యం రాజ్యాంగం పైన అవగాహన చైతన్యం కలిగించాలన్నారు ప్రభుత్వం కేజీ నుంచి పీజీ వరకు రాజ్యాంగం ను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిసి హన్మంత్ రెడ్డి కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు రిటైర్డ్ జిల్లా అటవీ శాఖ అధికారి పూసాల అశోక్ రావు మైనారిటీ నేతలు ఎండి యాకూబ్ పుత్రయ్య మహిళా జేఏసీ జిల్లా నేతలు కస్తూరి శ్రీమంజరి గంగం జలజ సింగం పద్మ బక్కశెట్టి లక్ష్మి సీనియర్ సిటిజన్స్ కమిటీ జిల్లా మెంబర్ పబ్బా శివానందం విద్యార్థి జేఏసి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ధోనూరి భూమాచారి యువజన జేఏసీ జిల్లా నేతలు కూసరి అనిల్ కుమార్ పంబాల రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి...

**- ఎన్నికల ప్రక్రియ పై అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలి.**

**- జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్**



జగిత్యాల నవంబర్ 29 (వుదయం ప్రతినిధి) గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ తెలిపారు శనివారం కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో జిల్లా అదనపు కలెక్టర్ ఆద్వర్యంలో ఆర్వోలకు ఏఆర్వోలకు ఫేజ్ -3 శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఇట్టి ట్రైనింగ్ కార్యక్రమాన్ని వీడియో పవర్ ప్రెజెంటేషన్ ద్వారా అవగహన కల్పిస్తూ ఎన్నికల విధుల పట్ల దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలంటే మనకు నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు ఎన్నికల నిర్వహణలో నామినేషన్లు చాలా ముఖ్యమైన అంశమని దీని పైన చాలా కేసులు దాఖలు అయ్యే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రతి అంశం నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని తెలిపారు అధికారిక ప్రకారం మాత్రమే రిజర్వేషన్ అంశాలను పరిశీలించాలన్నారు నామినేషన్ల స్వీకరణ పరిశీలన అప్పిళ్ళ పరిష్కారం గుర్తుల కేటాయింపు పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులకు సంబంధించిన కరపత్రాలు గోడ పత్రాలు ప్రచార వాహనాల అనుమతులను తీసుకోవాలంటే సంబంధిత మండల తహసిల్దార్లను సంప్రదించాలని తెలిపారు గ్రామాలలో ఎక్కడైనా సర్పంచ్ అభ్యర్థికి 8 వార్డు సభ్యులకు 6 కంటే ఎక్కువ నామినేషన్ దాఖలు ఐతే తమకు తెలియజేయాలన్నారు అభ్యర్థుల యొక్క అన్ని వివరాలు నామినేషన్ పత్రాలలో పూర్తిగా నమోదు చేయాలని లేనిచో అట్టి నామినేషన్ ను తిరస్కరించాలని సూచించారు ప్రతి చిన్న అంశాన్ని అనుమానాలను శిక్షణ లో పూర్తి స్థాయిలో విచారించి తెలుసుకోవాలని సూచించారు ట్రైనింగ్ హాల్ నుంచి పూర్తి అవగాహనతో బయటకు వెళ్లాలన్నారు ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ కు ఒక రోజు ముందుగా కొత్త బ్యాంక్ ఖాతా తీసుకునే విధంగా వారికి తెలియజేయాలని సూచించారు ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ఒరిజినల్ పత్రాలను సంబంధిత గ్రామ పంచాయతీల లోని ఆర్వో ల వద్ద పొందవచ్చని తెలిపారు జిరాక్స్ కాపీ లు వాడవద్దని వార్డు సభ్యుడు పోటీ కోసం అదే వార్డు సభ్యుడు ప్రపోజర్ గా ఉండాలి సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థి డిపాజిట్ క్రింద కేటగిరి వారిగా చెల్లించాలని ఏమైనా అప్పీల్ ఉంటే ఆర్డీవోను సంప్రదించాలని సూచించారు ఈ శిక్షణ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసుధన్ జిల్లా వ్యయ పరిశీలకులు జనరల్ అబ్జర్వర్ జి రమేష్ డిఈవో రాము మదన్ మోహన్ రేవంత్ డిపిఎస్ఓ రవి జిల్లా నోడల్ అధికారులు జిల్లా ఎన్నికల విభాగం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన ఏఆర్ఎస్ఐ రాజేశ్వర్ ...

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు...



జగిత్యాల నవంబర్ 29 (వుదయం ప్రతినిధి) పోలీస్ శాఖలో గత 40 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న ఏఆర్ఎస్ఐ రాజేశ్వర్ శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ పూలమాల వేసి శాలువలతో సన్మానించారు సుధీర్ఘ కాలంగా పోలీస్ శాఖ లో విధులు నిర్వహించి సేవలు మరువమన్నారు పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించవచ్చునన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు కిరణ్ కుమార్ వేణు సైదులు సిబ్బంది పాల్గొన్నారు

# ఎస్సీ కేటగిరీకి చెందిన విద్యార్థులకు రాజీవ్ విద్యా దీవెన పథకం కింద పారితోషకం

ంజగిత్యాల నవంబర్ 29 (వుదయం ప్రతినిధి) జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశాల మేరకు ఎస్సీ కేటగిరికి చెందిన విద్యార్థులకు రాజీవ్ విద్యా దీవెన పథకం కింద ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో 9వ 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 3500 రూపాయలు పారితోషికం (స్కాలర్షిప్) కొత్త పథకం (న్యూ స్కీమ్) కింద కేవలం ప్రభుత్వ పాఠశాలలో ఐదవ తరగతి నుండి 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బాలికలకు 1500 బాలురకు ఒక వెయ్యి రూపాయలు కేటాయించబడినది కావున ప్రతి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ ప్రైవేటుకు సంబంధించిన వారు ఆయా పాఠశాలలో చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు పేరెంట్స్ కి తప్పనిసరిగా కావలసిన కులం ఆదాయం పోస్ట్ ఆఫీస్ బ్యాంక్ అకౌంట్ ఆధార్ కార్డు పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఆన్లైన్ %వశ్రీఖఅస్త్రుఖఅఖవజూఖ౦౦. ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% సైట్లో తేదీ 20 12 2025 లోగా అప్లై చేయించి ప్రతి ఎస్సీ విద్యార్థికి తప్పనిసరిగా స్కాలర్షిప్ పొందేలా బాధ్యత వహించాలని పోస్ట్ ఆఫీస్ ఖాతా కొరకు పోస్టల్ బ్యాంకు మేనేజర్ సెల్ నెంబర్ 9000829966 పోస్టల్ డిపార్ట్మెంట్ ఎగ్జిక్యూటివ్ అంజి సెల్ నెంబర్ 8500800029 సంప్రదించగలరని జిల్లా విద్యాశాఖ అధికారి ఓ ప్రకటనలో తెలిపారు

# ఉపాధ్యాయుడి కుటుంబానికి పి ఆర్ టి యు టి ఎస్ సంఘం చేయూత...



మెట్ పల్లి నవంబర్ 29 (వుదయం విలేఖరి) ఇబ్రహీంపట్నం మండలం కేశపూర్ మండల పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న ఆవుల రవి సెకండ్ గ్రేడ్ టీచర్ తేదీ 12 11 2025 రోజున దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించగా పీఆర్టీయూ టీఎస్ సంఘం సంక్షేమ నిధి నుండి వారి కుటుంబానికి శనివారం ఒక లక్ష రూపాయల చెక్కును అందజేసింది ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు ఆనందరావు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నవేణి మల్లారెడ్డి ఇబ్రహీంపట్నం మండల శాఖ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు మండల అసోసియేట్ అధ్యక్షులు శివ కళ్యాణ్ రవి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కోరుట్లలో రెండిళ్లలో చోరీ...



కోరుట్ల నవంబర్ 29 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ రవీంద్రా రోడ్లో తేదీ 28 11 2025 రాత్రి సమయంలో ఇల్లుటప్పు భూమయ్య ఇంట్లోకి గుర్తుతెలియని దొంగలు తాళం పగలకొట్టి ఇంట్లోకి ప్రవేశించి ఒక బంగారు చైను ఒక బంగారు ఉంగరం వెండి పట్టగొలుసులను దొంగిలించుకుపోయారు అలాగే కాలేజ్ గ్రౌండ్ దగ్గరలోని కటకం రాజారామ్ ఇంటిలోకి గుర్తు తెలియని దొంగలు తాళం పగలగొట్టి ప్రవేశించి కబోర్డ్ లో దాచిన ఐదు బంగారు ఉంగరాలు ఒక జత చెవి కమ్మలు ఒక జత వెండి కాళ్ళ కడియాలు ఎత్తుకెళ్లారు ఇల్లుటప్పు భూమయ్య కటకం రాజారాం లు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి తెలిపారు

# డిసెంబర్ 1 న ముదిరాజ్ మహాసభ తలపెట్టిన నిరసన కార్యక్రమాలు వాయిదా ..

: జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్



కుత్బుల్లాపూర్, నవంబర్ 29,(వుదయం ప్రతినిధి),పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో ముదిరాజ్ మహాసభ డిసెంబర్ 1నుండి తలపెట్టిన నిరసన కార్యక్రమాల వాయిదా నిర్ణయాన్ని జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్ ప్రకటించారు.మండలాల వారిగా అమరుడు పోలీస్ కిష్టయ్య వర్ధంతి సభలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ మేరకు ఆయన శనివారం హైదరాబాదులోని ఓ ప్రయివేట్ హోటల్లో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశంలో ఈ వాయిదా విషయాన్ని ప్రకటించారు. పంచాయితీ ఎన్నికలను నిర్వహించాలని ప్రభుత్వం భావించడం ఎన్నికల కమిషన్ ఎన్నికల తేదీని ఖరారు చేయడంతో రాష్ట్రంలో పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయని నిరసన కార్యక్రమాలకు అడ్డంకులు కూడా తలెత్తయని అందుచేత డిసెంబర్ 1న ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు హైవే దిగ్బంధం నిరసన కార్యక్రమాలను వాయిదా వేస్తున్నట్లు వీరేష్ ప్రకటించారు.ఈ సందర్భంగా వీరేష్ మాట్లాడుతూ నేను ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ సోదరులు కార్యక్రమం నిర్వహించడానికి సన్నద్ధమయ్యారని అయినప్పటికీ మనలోని మన సోదరులు, బంధుమిత్రులు, ముదిరాజ్ నాయకులు ఎంతోమంది ఈ ఎన్నికల్లో పోటీ చేయాలని సంకల్పించారు. వారి విజయం మనందరి బాధ్యత,మన సంఘటిత మద్దతు వారికి అత్యంత కీలకం అని ఈ నేపథ్యంలో వారి అభ్యర్థన సూచన మేరకు డిసెంబర్ 1న జరగాల్సిన హైవే దిగ్బంధం, ఇతర నిరసన కార్యక్రమాలను తాత్కాలికంగా వాయిదా వేయాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి పూర్తయిన వెంటనే సమావేశం నిర్వహించి, భవిష్యత్తులో మనం చేపట్టబోయే కార్యక్రమాల తేదీలను, తీరుతెన్నులను, మన పోరాటం తదుపరి దశ ఇవన్నీ సమష్టిగా చర్చించి నిర్ణయించుకుందామని పేర్కొన్నారు.

# డిసెంబర్ ఒకటిన సమాచార భవన్ ఎదుట జర్నలిస్టుల ధర్నా

-విజయవంతం చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ పిలుపు



హైదరాబాద్ వుదయం ప్రతినిధి నవంబర్ 29: దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిసెంబర్ ఒకటిన ''ఛలో సమాచార భవన్'' హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార శాఖ కమీషనరేట్(సమాచారభవన్) ఎదుట జర్నలిస్టుల ధర్నా నిర్వహించనున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య తెలిపారు. శనివారం ఆయన ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కో-కన్వీనర్లు వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్ తదితరులతో శనివారం కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నప్పటికీ జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కారం కాలేదని, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదని అన్నారు. ఇక జర్నలిస్టులకు ఇస్తామన్న ఇళ్లస్థలాల ఊసే లేదని, ఆరోగ్య భీమా పథకం అటకెక్కిందని, చిన్న మధ్య తరహా పత్రికలు సంక్షోభంలో పడ్డాయని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు గత ప్రభుత్వమే తీరని అన్యాయం చేసిందంటే...ఈ ప్రభుత్వం కూడా మరింత అన్యాయం చేస్తోందని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యలను త్వరగా పరిష్కరిస్తామంటూ ముఖ్యమంత్రి, సమాచార శాఖ మంత్రి పలు మార్లు హామీలిటచ్చారే తప్ప ఆచరణలో పెట్టలేదని, చివరికి జర్నలిస్టుల ప్రతినిధిగా ఉన్న మీడియా అకాడమీ ఛైర్మన్ కూడా కమిటీ పేరుతో కాలయాపన చేసి చివరికి చేతులెత్తేసినట్లు తెలుస్తోందని అన్నారు. సుప్రీకోర్టు తీర్పును సాకుగా చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం లేదని, ఇది చాలా అన్యాయమని, మనసుంటే మార్గం ఉంటుందన్న ఆలోచనతో ప్రత్యామ్నాయ జీవో ద్వారా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వొచ్చని అన్నారు.జర్నలిస్టుల సమస్యలలో ప్రధానమైన ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులతో పాటు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో ఉచిత విద్య, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక సదుపాయాలు, చనిపోయిన జర్నలిస్టు కుటుంబానికి ప్రభుత్వం ఇస్తున్న లక్ష రూపాయల సహాయాన్ని రూ.10 లక్షలకు పెంచడం తదితర డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధనకై డిసెంబర్ ఒకటిన తలపెట్టిన ''ఛలో సమాచారభవన్'' కార్యక్రమంలో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవతం చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో తల్లి కూతుర్ల మధ్య పోరు..

తల్లి కూతుర్లలో ఎవరో ఒకరు విత్ డ్రా అవుతారా ఇరువురు రంగంలో ఉంటారా...
డిసెంబర్ 3వ తేదీ వరకు వేసి చూడాల్సిందే...





కోరుట్ల నవంబర్ 29 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం తిమ్మయ్య పల్లి గ్రామానికి చెందిన శివరాత్రి రాజారెడ్డి గంగవ్వ దంపతుల కుమార్తె సుమలత పల్లపు అశోక్ అనే వ్యక్తిని ప్రేమ వివాహం చేసుకుంది తల్లిదండ్రులకు ఇష్టం లేని ప్రేమ పెళ్లి చేసుకోవడంతో తల్లి కూతుర్లు ఒకే ఊరిలో ఉన్నప్పటికీ ఒకరినొకరు చూడనట్టు వ్యవహరిస్తున్న వైనం ప్రస్తుతం జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తల్లి కూతుర్లు ఇద్దరు కూడా సర్పంచ్ కోసం నామినేషన్ దాఖలు చేశారు నామినేషన్ల విడ్రాలు డిసెంబర్ మూడో తారీకు వరకు ఉన్నాయి ఈ తల్లి కూతురు ఇద్దరు కూడా బరిలో ఉంటారా లేక ఎవరో ఒకరు అవుతారా అర్థం కాని పరిస్థితి నెలకొంది తల్లి కూతురు ఇద్దరిలో ఎవరో ఒకరు విడ్రా కాకపోతే ఇద్దరి మధ్య పోటీ రసవత్తరంగా మారే పరిస్థితి కనబడుతుందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు అసలు తల్లి కూతుర్ల మధ్య పోటీకి గల కారణాలు ఏమిటంటే కూతురు ఇష్టం లేని ప్రేమ వివాహం చేసుకోవడమే ఎందుకు కారణమా అని ఒక ప్రశ్న? తల్లి కూతురుకి అవకాశం ఇస్తుందా లేదా కూతురు తల్లికి అవకాశం ఇస్తుందా డిసెంబర్ మూడో తారీకు వరకు వేచి చూడాల్సిందే?

# పూర్వాభద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని విశేష హనుమాన్ పాశువతం...



కోరుట్ల నవంబర్ 29 (వుదయం ప్రతినిధి) కొరక పట్టణ సాయి రామా దేవాలయం లో దత్త జయంతి ఉత్సవాలు తేదీ 27 11 2025 గురువారం నుండి మొదలుకొని తేదీ 4 12 2025 గురువారం వరకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా తేదీ 29 11 2025 శనివారం ఉదయం 9 గంటలకు నిత్య మండపారాధన దత్త పారాయణ హోమం ఉత్సవమూర్తులకు విశేషాభిషేకం శనివారం పూర్వాభాద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని విశేష హనుమాన్ పాశువతం తేనెతో అభిషేకం 1108 తమలపాకులు 1108 వడలు హనుమాన్ సహస్ర నామములతో సింధూరంతో అర్చన 12 గంటలకు శ్రీ సాయినాథుని విశేష హారతి తీర్థప్రసాద వితరణ అనంతరం విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కే కాంతరెడ్డి అర్చక బృందం తెలిపారు

# ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు...

ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలు చేయాలి...
నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శన...
జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



జగిత్యాల నవంబర్ 29 (వుదయం ప్రతినిధి) జిల్లాలో తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైన నేపథ్యంలో కోరుట్ల మండలం యూసుఫ్ నగర్ గ్రామం మెట్ పెల్లి మండలంలోని మేడిపెల్లి బండలింగాపూర్ వెల్లుల్ల గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం రిజర్వేషన్ల వివరాలు నోటీస్ బోర్డుపై సక్రమంగా ప్రదర్శించబడ్డాయా అనే విషయాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు ప్రస్తుతం వరకు ఎన్ని నామినేషన్లు స్వీకరించబడ్డాయి అలాగే నామినేషన్ల ఫార్మ్స్ ఎంత మంది అభ్యర్థులు తీసుకున్నారనే వివరాలను సంబంధిత అధికారుల నుంచి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలన్నారు నామినేషన్ స్వీకరణ రికార్డు నిర్వహణ భద్రతా ఏర్పాట్లు అభ్యర్థులకు అందిస్తున్న సౌకర్యాలపై ఆయన పలు సూచనలు అందించారు
నామినేషన్ ప్రక్రియ చట్టబద్ధంగా ఎవరికీ ఇబ్బందులు లేకుండా పూర్తయ్యేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు హెల్ప్ డెస్క్ పోలీస్ బందోబస్తు తదితర అంశాలను పరిశీలిస్తూ సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు నోటీసు బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలన్నారు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారునవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు తొలి విడత ఎన్నికల ఉదయం 10 గంటల 30 నిమిషాల నుంచి సాయంత్రం 5 వరకు నామినేషన్ పత్రాలు సమర్పించవచ్చని తెలిపారు
నవంబర్ 30 రోజున వీటి పరిశీలన ఉంటుందని తెలిపారు డిసెంబర్ 3 వరకు ఉపసంహరణ గడువు ఉంటుందని తెలిపారు మొదటి విడతలో 7 మండలాల్లోని 122 గ్రామాలు 1172వార్డుల్లో డిసెంబర్ 11 న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరగనుందని అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు ఈ పరిశీలన లో కోరుట్ల మెట్ పెల్లి ఆర్డీవోలు జివాకర్ రెడ్డి శ్రీనివాస్ ఎమ్మార్వోలు ఎంపీడీవో లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# కృష్ణవేణి పాఠశాల ఆధ్వర్యంలో స్వచ్ఛంద మెగా రక్తదాన శిబిరం



జన్నారం, నవంబర్ 29(వుదయం విలేకరి) మండలంలోని శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ ,రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో శనివారం రోజున ఉచిత రక్తదాన శిబిరాన్ని ప్రిన్సిపాల్ కస్తూరి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ క్యాంపు లో 70 యూనిట్స్ రక్తాన్ని సేకరించి రెడ్ క్రాస్ సొసైటీ కి అందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కస్తూరి సతీష్ మాట్లాడుతూ రక్తహీన వ్యాధిగ్రస్తులకు రక్తాన్ని అందించాలని ఉద్దేశంతో పాఠశాలలో స్టూడెంట్ లెడ్ మూమెంట్ కార్యక్రమం ద్వారా ఇలాంటి స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు ఉమాశ్రీ ,కమలాకర్, అరుణ, పల్లవి, రెడ్ క్రాస్ సభ్యులు కాసర్ల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ కస్తూరి సతీష్ కుమార్, సంగీత ఉపాధ్యాయులు బాణవత్ శ్రావణ్, లయన్స్ క్లబ్ సభ్యులు వెలగందుల సురేష్, సైండ్ల మల్లేష్, అంజిత్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆవు యజమానికి నష్టపరిహారం అందజేత



జన్నారం,నవంబర్ 29(వుదయం విలేకరి) ఇందనపెల్లి భీమన్న గుట్ట అడవి ప్రాంతంలో గత మూడు రోజుల క్రితం పులి దాడిలో చనిపోయిన ఆవు యజమానికి నష్టపరిహారాన్ని అందజేసినట్లు ఇందనపల్లి ఎఫ్ఆర్ఓ లక్ష్మీనారాయణ తెలిపారు.అదే గ్రామానికి చెందిన ఆవు యజమానులైన కూచాడి శ్రవణ్,సత్యంరావు లకు స్థానిక రేంజి కార్యాలయంలో శనివారం రోజున ఇరవై ఐదు వేల రూపాయల చెక్కును ఎఫ్ఆర్ఓ అందజేశారు. నష్టపరహారాన్ని త్వరగా అందించినందుకు వారు అటవీ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా అటవీ అధికారులు మాట్లాడుతూ పులి సమాచారం తెలిస్తే తమకు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హిటికాస్ ప్రతినిధి వెంకట్,అటవీ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# పార్టీలు మార్చిన పలువురు తాజా మాజీలు



జన్నారం, నవంబర్ 28(వుదయం విలేకరి) పలు పార్టీల తాజా మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. జన్నారం మండలంలోని స్థానిక ఆర్ఆర్ఎస్ గార్డెన్ లో శనివారం ఉదయం నిర్వహించిన సమావేశంలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన జన్నారం మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ పొనకల్ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, బిజెపి పార్టీకి చెందిన కలమడుగు మాజీ సర్పంచ్ బొంతల మల్లేష్ లకు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక సర్పంచి వార్డు సభ్యుల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అందరూ కలిసికట్టుగా పనిచేసే పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ పసివుల్లా, పోనకల్ పాక్స్ చైర్మన్ అల్లం రవి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముజఫర్ అలీ, మేకల మాణిక్యం కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, సుభాష్ రెడ్డి, ఇసాక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యూనిటీ మార్చిలో జిల్లా యువకులు



వుదయం, నవంబర్29, (బెల్లంపల్లి ప్రతినిధి) భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలు హైదరాబాదు నుంచి ప్రారంభమైన యూనిటీ మార్చ్ గుజరాత్ సర్దార్ పటేల్ యూనిటీ విగ్రహం వరకు కొనసాగి ముగుస్తుంది. ఈ యూనిటీ మార్చ్ లో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొలిశెట్టి అశ్విన్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏముర్ల ప్రదీప్, పాల్గొన్నారు ఈ సందర్భంగా అశ్విన్ రెడ్డి మాట్లాడుతూ.. శుక్రవారం రోజు గుజరాత్ రాష్ట్రంలోని వడోదర జిల్లాలో యూనిటీ మార్చ్ లో పాల్గొంటున్నారని అన్నారు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల్లో పాల్గొనడానికి దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి ఎంపిక చేయబడిన ప్రతినిధులు మాత్రమే పాల్గొంటున్నారని అన్నారు. ఈ దేశానికి సర్దార్ పటేల్ చేసినటువంటి సేవలను ఈ సంవత్సరం మొత్తం కూడా ప్రజలకు తెలిసే విధంగా భారత ప్రభుత్వము కార్యచరణ రూపొందించిందని అన్నారు ముఖ్యంగా ఆనాడు మన తెలంగాణ ప్రాంతము నిజాం చేతిలో మన ప్రజలు అనిచివేయబడి బానిసలుగా ఉంటే దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వస్తే తెలంగాణకు మాత్రం 1948 సెప్టెంబర్ 17న సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క చొరవతో స్వాతంత్రం వచ్చిందని అన్నారు సర్దార్ పటేల్ చొరవతో తెలంగాణ ప్రజలు స్వేచ్ఛవాయులు పీల్చుకున్నారని సర్దార్ పటేల్ తెలంగాణకు పెద్దన్న పాత్ర పోషించాడని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు.